క్లుప్తంగా

'చలో ఢిల్లీ'కి తరలి వెళ్లిన బీసీ నేతలు



తరలివెళ్తున్న బీసీ నాయకులు, కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : దేశ వ్యాప్తంగా జనగణనలో కుల గణన చేపట్టాలని, బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ×చలో ఢిల్లీ₹ కార్యక్రమానికి మిర్యాలగూడ బీసీ నేతలు సోమవారం భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, నేతలు బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, జ్వాల వెంకటేశ్వర్లు, ఎస్పీ నాయుడు, చేగొండి మురళి యాదవ్, నక్క నాగరాజు, కవిత, యాదగిరి, శ్రీను, చిలుకూరి రాజేష్, హరితేజ, కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జంకుతండాలో తుల్జా భవాని వేడుకలు



తుల్జా భవానికి నైవేద్యం సమర్పించి పూజలు చేస్తున్న గిరిజనులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం జంకుతండా, మాలోతుతండాలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం రాత్రి తుల్జా భవాని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భవానికి నైవేద్యం సమర్పించిన తరువాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బంజార ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, గోవర్ధన్, దేవుజి, గణేష్, బిక్కు,భీమ్లా, పూజారులు శ్రీరాములు, పాండు, దాస్య, జబ్బార్, రవీందర్, శంకర్, మంగా, బాల, రమేష్, బాలోజీ, చెన, నాగు, భద్రు, పాండు, మక్ల, వెంకటేశ్వర్లు, పూల్సింగ్ తదితరులున్నారు.

సీఐకి సన్మానం



సీఐ శ్రీనునాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెద్దవూర : నాగార్జునసాగర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనునాయక్‌ను సోమవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ గిరిజన మోర్చా నాయకుడు పాల్తీ శంకర్‌నాయక్, నాయకులు పాల్తీ కోటేష్, మండల అధ్యక్షుడు దేగావత్ జగన్ నాయక్, పాల్తీ హరిలాల్‌నాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన పాటి బండ్ల ఆనంద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో సోమవారం త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి మృతుడు ఆనంద్ ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జానయ్య, నగిరి శ్రీనివాస్, చెంచల రాంబాబు, శేఖర్ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

గట్టుప్పల్ : గ్రామ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకంగా ఉండాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. ఆయన మండలం పరిధిలోని వెల్మ కన్నె గ్రామంలో ఉగాది, రంజాన్ సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల కార్యదర్శి టేకుమట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు రావుల వెంకటేశం, వెంకన్న, మహేష్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



దేవరకొండ : ముస్లింకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



మిర్యాలగూడ : ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మిర్యాలగూడ : ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న సిద్ధార్థ



అడవిదేవులపల్లిలో..



తిరుమలగిరి : కొంపల్లిలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



త్రిపురారంలో..



దేవరకొండ : ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



దామరచర్లలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ప్రజాప్రతినిధులు



నాగార్జునసాగర్: పైలాన్‌కాలనీలో..



పెద్దవూరలో..



హాలియాలో..



డిండి: ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



తిరుమలగిరి : శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కొండమల్లేపల్లిలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గుర్రంపోడులో..



మాడుగులపల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నిడమనూరులో..

చలివేంద్రం ప్రారంభం



త్రిపురారం : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనుముల శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహర్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, మజ్జిగపు వెంకట్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, బైరం శ్రీనివాస్, చింతకాయల యాదయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ కృషి అభినందనీయం

నకిరేకల్ : కూల్ డ్రింక్స్‌ను నిషేందించడానికి కృషి చేస్తున్న జేవీవీ(జన విజ్ఞాన వేదిక) కృషి అభినందనీయమని హైదరాబాద్ సీఐ ముక్బుల్ జానీ అన్నారు. స్థానిక పన్నాల గూడెంలో జేవీవీ ఏర్పాటు చేసిన చలి వేంద్రం వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని మజ్జిగను సోమవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, వేదిక ప్రతినిధులు చంద్రయ్య పాల్గొన్నారు.

ప్రజా ధర్నాను జయప్రదం చేయాలి

నకిరేకల్ : కేంద్రం ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఉపసంహరణకు ఈనెల 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సీపీఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యర్శి అంబటి చిరంజీలు జయప్రదం చేయాలని కోరారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో సోమవారం ఆ ధర్నాను జయప్రదం చేయాలని రూపొందించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు బండారి వెంకన్న, పిట్టల అనిల్, పోలే పవన్ నగేష్, కోటి రాములు, పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నికతో ఆర్థిక వ్యవస్థ మెరుగు

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు పడుతుందని ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా ఇన్‌చార్జ్ సాతులూరి హనుమంతరావు అన్నారు. సోమవారం నేరేడుచర్లలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్ రూ. 77కోట్లు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ బడ్జెట్ 2025–2026 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.77.06కోట్లతో ప్రతిపాదించారు. గతేడాది పాలకమండలి ఉండడంతో రూ.72.52కోట్లకు ఆమోదం పొందింది. అయితే ప్రత్యేక అధికారుల పాలనలో రూ.5కోట్లు అదనంగా పద్దు పెంచడం గమనార్హం. బడ్జెట్ వారం రోజుల క్రితం రూపొందించగా నల్లగొండ అదనపు కలెక్టర్(లోకల్ బాడీ), మున్సిపల్ ప్రత్యేక అధికారి జె. శ్రీనివాస్ బడ్జెన్ ఈనెల 29న పూర్తి స్థాయిలో సమీక్షించి తరువాత ఆమోదించినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంటుపై ఆధారపడి ఆంచన పద్దులను నిర్వహించడం గమనార్హం. వీటిలో మున్సిపల్ సాదారణ నిధులు రూ.29.56 కోట్లు కాగా వివిధ గ్రాంట్ల కింద రూ.47.50కోట్ల వరకు అంచనాలు వేశారు. ఈ వార్షిక బడ్జెట్‌లో సిబ్బంది వేతనాలు రూ.10.65కోట్లు, పారిశుద్ధ్యం రూ.3.95కోట్లు, విద్యుత్‌చార్జీలు రూ.2.01కోట్లు, లోన్స్ రూ.కోటీ, గ్రీన్ బెడ్జెట్ రూ.2.84కోట్లు, ఇంజనీరింగ్ రూ.1.79కోట్లు, పరిపాలన రూ.2.55కోట్లు, టౌన్ ప్లానింగ్ రూ.12 కోట్లు 1/3 రూ.1.17కోట్లు, ప్రజా అవసరాలు రూ.కోటి, అభివృద్ధి వ్యయం వార్డుల వారిగా రూ.1.35కోట్లు ప్రతిపాదించారు. మున్సిపాలిటీకి రాబడి ఆస్తి పన్నుల ద్వారా రూ.13.58 కోట్లు, స్టాంఫ్ డ్యూటీ రూ.4.80కోట్లు, షాపుల అద్దెలు రూ.1.36కోట్లు, పారిశుద్ధ్య విభాగం రూ.57లక్షలు, టౌన్ ప్లానింగ్, రూ.6.10కోట్లు, ఇంజనీరింగ్ రూ.2.05కోట్లు, డిపాజిట్లు రూ.1.10కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.4కోట్లు, స్టేట్ ఫైనాన్స్ కింద రూ.3.60కోట్లు, అమృత్ సిటీ పద్దు కింద రూ.2కోట్లు, టీయూఎఫ్ఐడీసీ కింద రూ.3కోట్లు, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.28 కోట్ల వరకు రానున్నట్లు అంచనా వేశారని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మునగబావి గూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం : గ్రామాలు, తండాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కంపాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మునగబావి గూడెంల రూ.5లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని పనులు సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాధారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు రవి కమార్, యూత్ ప్రధాన కార్యదర్శి సలికంటి బాలకృష్ణ, అశోక్, రామకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు సన్మానం



శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

మిర్యాలగూడ టౌన్ : ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను సోమవారం పీఆర్‌టీయూ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీనియర్ ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, బాలునాయక్, రవినాయక్, గేజిటెడ్ మాజీ జిల్లా హెచ్‌ఎం ధర్మ నాయక్, గౌతమ్, రాంరెడ్డి, కిశోర్, వెంకట్‌రెడ్డి, అశోక్, ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సత్యనారాయణ, రమేష్, సైదిరెడ్డి, శ్రీనివాసాచారి, సైదిరెడ్డి, రంగారెడ్డిలతో పాటు పలువురు పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

వేణుగోపాల్‌రావుకు నివాళి



నివాళులర్పిస్తున్న జనశక్తి నేత అమర్, విమలక్క

నకిరేకల్ : పట్టణంలోని చీమలగడ్డలో నివాసం ఉంటున్న రిటైర్డు ఉద్యోగి పోడుగంటి వేణుగోపాల్ రావు (65) అనారోగ్యంతో సోమవా రం మృతి చెందారు. ఆయన మృత దేహన్ని జనశక్తి నేత అమర్, అరుణోదయ సమాఖ్య నాయకురాలు విమలక్క, పల్స గిరిలు పూలమాల వేసి నివాళులర్పించారు.

గ్రామీణ జీవితాన్ని అధ్యయనం చేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ బెల్లి యాదయ్య

నకిరేకల్ : గ్రామీణ ప్రజల జీవితాన్ని అధ్యయనం చేయడం, ప్రజలను దగ్గరగా విద్యాలక్ష్యాలతో అనుసంధానించి పరిశీలించాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య సూచించారు. నకిరేకల్ మండలంలోని ఓగోడు గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధాకారిని కె.హరిత, అధ్యాపకులు శ్రీనివాసాచారి, శంకర్, శ్రీను, సతీష శివ శంకర్, నర్సింహ్మాచారి, సైదయ్య, పాల్గొన్నారు.


ఆంగోతు హర్జా విగ్రహావిష్కరణ



ఆంగోతు హర్జా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాయకులు

హాలియా : అనుముల మండలంలోని వీర్లగడ్డ తండాలో గిరిజన నాయకుడు ఆంగోతు హర్జా వర్ధంతి వేడుకలు సోమవారం ఆ తండాలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరయ్యారు.కుటుంబ సభ్యులు తండాలో ఏర్పాటు చేసిన ఆంగోతు హర్జా విగ్రహాన్ని ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆంగోతు హర్జా విగ్రహానికి ఎమ్మెల్సీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాబురావు నాయక్, మాజీ సర్పంచ్ సంధ్యరాము, పేరూర్ దేవస్థానం మాజీ చైర్మన్ మనాది పురుషోత్తం యాదవ్, అశోక్, బీమానాయక్, మురళి, హరి, చంద్రమౌలి, రమేష్, హాథిరామ్ ఉన్నారు.

వ్యవసాయాధికారుల ఫోన్ నంబర్ల మార్పు



నల్లగొండ అగ్రికల్చర్ : వ్యవసాయ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని.. ఈ నంబర్లు మంగళవారం నుంచి వినియోగంలో ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి పాల్యాయి శ్రవణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

ఫోన్ నంబర్	హోదా	అధికారిపేరు
8977751294	డీఏఓ	పి. శ్రవణ్‌కుమార్
8977751295	ఏడీఏ-టీ	---
8977751296	ఏఓటెక్1	కీర్తి
8977751297	ఏఓటెక్2	స్టెఫిగ్రాఫ్
8977751298	ఏఓటెక్3	కనకదుర్గ
8977751304	ఏఓటెక్4	ఉమారాణి
8977751305	ఏఓ	అబ్దుల్ మన్నన్
8977751306	ఏడీఏ-దేవరకొండ	శ్రీలక్ష్మి
8977751307	ఏఓటెక్ దేవరకొండ	హేమలత
8977751308	ఏఓ చందంపేట	లక్పతి
8977751309	ఏఓ చింతపల్లి	పి. శ్రవణ్‌కుమారి
8977751310	ఏఓ దేవరకొండ	కె.రవికుమార్
8977751311	ఏఓ గుండ్లపల్లి	షేక్ రహానా
8977751327	ఏవో కె.మల్లేపల్లి	జానకిరాములు
8977751328	ఏవో నేరడుగొమ్ము	ఆర్.యాదగిరి
8977751329	ఏవో పీఏపల్లి	రావుల పాండు
8977751330	హాలియా ఏడీఏ	టి. వెంకట్‌రవీందర్
8977751342	ఏవోటెక్ హాలియా	పి.జానకి
8977751343	ఏఓ అనుముల	ఎం.సరిత
8977751344	ఏఓ గుర్రంపోడు	కె.మాధవరెడ్డి
8977751348	ఏఓ నిడమనూరు	ఎం.మునికృష్ణయ్య
8977751349	ఏఓ పెద్దవూర	ఎల్.సందీప్‌కుమార్
8977751350	ఏఓ టి.సాగర్	జి. హర్షిత
8977751357	ఏఓ త్రిపురారం	పార్వతీచౌహాన్
8977751358	ఏడీఏ మిర్యాలగూడ	భూక్యా దేవ్‌సింగ్
8977751359	ఏఓ టెక్	-
8977751360	ఏఓ ఏడీపల్లి	జి.సరిత
8977751366	ఏఓ దామరచర్ల	ఎం.రుపేంద్రమణి
8977751367	ఏఓమాడ్గులపల్లి	ఎం.శివరాంకుమార్
8977751368	ఏఓ మిర్యాలగూడ	డి.సైదానాయక్
8977751369	ఏఓ వేములపల్లి	ఆర్.కిషోర్‌నాయక్
8977751370	ఏడీఏ. మునుగోడు	జి.వేణుగోపాల్
8977751371	ఏఓటెక్ మునుగోడు	పి.మల్లేష్
8977751372	ఏఓ చండూరు	వి.చంద్రిక
8977751400	ఏఓ గట్టుప్పల్	మైల రేవతి
8977751411	ఏఓ మర్రిగూడ	సహాస్
8977751412	ఏఓ మునుగోడు	పద్మజ
8977751413	ఏఓ నాంపల్లి	జి.శివ
8977751426	ఏఓ చిట్యాల	పి.గిరిబాబు
8977751427	ఏడీఏ నకిరేకల్	జానిమియా
8977751428	ఏఓ టెక్ నకిరేకల్	-
8977751429	ఏఓ. కట్టంగూర్	వై.గిరిప్రసాద్
8977751430	ఏఓ. కేతేపల్లి	జి.పురుషోత్తం
8977751431	ఏఓ. నకిరేకల్	జానిమియా
8977751432	ఏఓ. నార్కట్‌పల్లి	కె.గౌతమ్
8977751448	ఎఓ. శాలిగౌరారం	ఎన్.సౌమ్యశ్రుతి
8977751449	ఏడీఏ. నల్లగొండ	పి.శ్రవణ్‌కుమార్
8977751450	ఏఓ టెక్ నల్లగొండ	ఆర్.సంగీత
8977751451	ఏఓ. కనగల్	అమరేందర్‌గౌడ్
8977751452	ఏఓ. నల్లగొండ	సుంకోజు శ్రీనివాస్
8977751457	ఏఓ. తిప్పర్తి	సన్నిరాజ్
8977751458	డీడీఏ ఎఫ్‌టీసీనల్లగొండ	సుదర్శిని
8977751459	ఏడీఏఎఫ్‌టీసీనల్లగొండ	వీరప్పన్
8977751479	ఏడీఏ సీడ్‌పాండింది	నివేదిత
897751480	ఏడీఏఎస్‌టీఎల్‌మిర్యాలగూడ	నాగమణి
897751506	ఏఓ ఎఫ్‌టీసీ1	గిరిప్రసాద్
897751507	ఏఓఎఫ్‌టిసి2	సుమన్‌రామన్
897751508	ఏఓఎఫ్‌టీసీ3	ఎస్.సృజన